ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



శ్రీకాకుళం

జిల్లా వార్తలు

బుధవారం 5 ఫిబ్రవరి 2025



భాస్కరాయ నమః



అరసవల్లిలో మంగళవారం వేకువజామున బారులుదీరిన భక్తులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. అరసవల్లి భక్తజన సంద్రమైంది. తొలిసారి రాష్ట్ర పండుగగా నిర్వహించిన.. 'రథసప్తమి' వేడుక అంబరాన్ని తాకింది. క్షీరాభిషేకం నేత్రపర్వంగా సాగింది. ఆరోగ్య ప్రదాతను కనులారా వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరాగా.. ఆలయ ప్రాంగణం అంతటా సూర్యనామ జపం మార్మోగింది. సోమవారం అర్ధరాత్రి క్షీరాభిషేకంతో ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం రాత్రి వరకూ కొనసాగాయి. సామాన్య ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు.

- నేత్రపర్వంగా ఆదిత్యుడి క్షీరాభిషేకం
- దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు
- రథసప్తమి వేడుకలు విజయవంతం

అరసవల్లి/ శ్రీకాకుళం క్రైం/ గుజరాతీపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):

సమస్త లోకాలకు వెలుగునిచ్చే తేజోమయ స్వరూపమైన అరసవల్లి ఆదిత్యుడి నిజరూపాన్ని (అరుణశిల) దర్శించుకుని భక్తజనం పులకించింది. ఆలయ ప్రాంగణం అంతటా.. ఓం భాస్కరాయనమః అనే నామస్మరణతో మార్మోగింది. కూటమి ప్రభుత్వం 'రథసప్తమి'ని రాష్ట్ర పండుగగా ప్రకటించగా.. ఆదివారం నుంచి మూడు రోజులపాటు వేడుకలు వైభవంగా సాగాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి క్షీరాభిషేకం ప్రారంభం కాగా.. ఆదిత్యుడ్ని లక్షలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి 11 గంటల వరకూ భక్తుల సందడి కనిపించింది. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ (మిగతా 6వ పేజీలో..)



జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా



విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ మహేశ్వరరెడ్డి

● సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణకు

భారతీయ సనాతన సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగానే 'రథసప్తమి'ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా ప్రకటించారు. మూడు రోజులపాటు వేడుకలను అంగరంగ వైభవంగా, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించాం. ప్రసాదం స్కీమ్‌లో రూ.100కోట్లతో అరసవల్లిని దేశంలోనే గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

- కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కేంద్రమంత్రి

● మళ్లీ జన్మ ఉంటే.. సిక్కోలు బిడ్డగా పుడతా

శ్రీకాకుళం జిల్లా ప్రజల ప్రేమాభిమానాలు ఎన్నటికీ మరువలేనివి. నా కళ్లు చెమర్చుతున్నాయి. మళ్లీ జన్మంటూ ఉంటే సిక్కోలు బిడ్డగా పుడతా. సోమవారం రాత్రి నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు.

- మంగ్లీ, ప్రముఖ గాయని



ఆదిత్యుడి సన్నిధిలో.. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు, గాయని మంగ్లీ



అరసవల్లి: క్యూలో భక్తుల రద్దీ...



క్యూలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



వజ్రపుకొత్తూరు: శివసాగర్‌తీరంలో భక్తుల తాకిడి

పీయూసీ చైర్మన్‌గా కూన రవికుమార్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవి కుమార్‌కు అరుదైన గౌరవం లభిం చింది. రాజ్యాంగ బద్ధమైన పదవి 'పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ' చైర్మన్‌గా ఆయన నియమితులయ్యారు. రాష్ట్రంలో మూడు ఫైనాన్షియల్ కమిటీలకు చైర్మన్లను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమించగా.. అందులో కూన రవికి చోటు దక్కింది. ఆయనకు పదవి లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

● 52 ప్రభుత్వ రంగ సంస్థలపై పరిశీలన

పీయూసీ కమిటీ అంటే.. ప్రభుత్వ రంగ సంస్థలపై పరిశీలన చేసేందుకు వీలుంటుంది. రాష్ట్రంలో 52 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. ఇందులో ఏపీఈపీడీసీఎల్, జెన్‌కో, మార్క్‌ఫెడ్, ఎస్‌పీడీసీఎల్, సీడ్ కార్పొరేషన్.. ఇలా ఆగ్రోస్ వంటివాటిపై పెట్టుబడులు, నియామకాలు.. ఆడిట్ అభ్యంతరాలు.. తీసుకున్న చర్యలు.. నిధులు వినియోగం.. దుర్వినియోగం వంటి వాటిపై పరిశీలన చేసి అసెంబ్లీకి నివేదిక ఇస్తారు. తదనంతరం ప్రభుత్వం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటుంది. ఈ విషయమై పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ 'ఆంధ్రజ్యోతి'తో మంగళవారం రాత్రి మాట్లాడుతూ.. తనకు పీయూసీ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చీకటి దందా

- పగలు మూసేస్తారు.. రాత్రి తెరిచేస్తారు
- ఆకులతంపర, నివగాం రేవుల నుంచి తరలింపు
- ప్రధాన పార్టీల నాయకుల ఇసుక వ్యాపారం

కొత్తూరు మండలం ఆకులతంపర రేవులో (వంశధార నది) సోమవారం రాత్రి 10.28 గంటల సమయంలో రెండు ప్రొక్లయినర్లతో 15 లారీల్లోకి ఇసుక లోడ్ చేశారు. అధికారులు మాత్రం గత రెండు వారాల నుంచి ఈ రీచ్ మూతపడిందని చెబుతున్నారు. కాగా అక్రమార్కులు రాత్రివేళ ఈ రీచ్‌లో ఇసుక తవ్వకాలు చేపట్టి.. విశాఖకు లారీల్లో తరలిస్తున్నట్టు 'ఆంధ్రజ్యోతి' పరిశీలనలో తేలింది. కొంతమంది అధికారపార్టీ, వైసీపీ నాయకులు కలిసి ఇసుక అక్రమ దందా చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కొత్తూరు మండలం నివగాం ఇసుక రీచ్‌లో(వంశధార నది) కూడా సోమవారం రాత్రి 11 గంటల సమయంలో భారీగా ట్రాక్టర్లు, లారీలకు ఇసుక లోడ్ చేశారు. చీకటి వేళ నివగాం బ్రిడ్జిపై నుంచి రీచ్‌వైపు చూస్తే నక్షత్ర పురుగులు మెరుపుల్లా కనిపిస్తాయి. ఇక్కడి నుంచి ఇసుకను ఒడిశాలోని గుమ్మా, పర్లాకిమిడి, గుసాని ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారు.



ఆకులతంపర రీచ్‌లో సోమవారం రాత్రి.. ఇసుక ట్రాక్టర్ల వెలుతురు..

వంశధార నదీ గర్భంలో ఇసుక తవ్వకాలతో ఏర్పడిన భారీ గుంతలు



రాత్రివేళ మెళియాపుట్టి దాటుతున్న ఒడిశా ఇసుక ట్రాక్టర్

మెళియాపుట్టి/ కొత్తూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. అధికంగా వంశధార నది పరిధిలోని కొత్తూరు మండలం నివగాం, ఆకులతంపర రీచ్‌లు నుంచి ప్రతి రోజూ రాత్రివేళ ఇసుక తవ్వకాలు చేపట్టి.. సుమారు 70లారీలు, 20 ట్రాక్టర్లు ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఇసుక వాహనాలకు ముందుగా మూడు కిలోమీటర్ల దూరంలో ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు ఎస్కార్ట్‌గా వెళ్తారు. ప్రధాన జంక్షన్‌ల వద్ద కూడా కొంతమందిని కాపలా పెడతారు. ఒక వేళ ఎవరైనా ఎక్కడైనా తనిఖీలు చేపడితే.. ఇసుక వాహనదారులకు సమాచారం ఇస్తారు. వారు అప్రమత్తమై (మిగతా 8వ పేజీలో..)

రైతులకు తిప్పలు

- ఇంకా కల్లాల్లోనే ధాన్యం
- బ్యాంకు గ్యారెంటీ లేక అవస్థలు

మృత్యుంజయుడు

- సముద్ర స్నానాలకు వెళ్లి అలలో చిక్కుకున్న యువకుడు
- కాపాడిన స్థానికులు

8లో

12న మహా కుంభమేళాకు ఆర్టీసీ సర్వీసు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి చక్రతీర్థ స్నానం

8లో



ఇట్లయితే పరీక్షలెలా?

- కేంద్రాల్లో కానరాని మౌలిక వసతులు
- నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఇరుకు గదుల్లోనే నిర్వహణకు ఏర్పాట్లు

● సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాల దుస్థితి ఇది. విద్యార్థులు ప్రాక్టికల్స్ చేసేందుకు అరకొరగానే పరికరాలు, రసాయనాలు ఉన్నాయి. విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా రాత బల్లలు లేవు. సమీపంలో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఫర్నీచర్‌ను తీసుకొచ్చి వినియోగిస్తున్నారు. ప్రయోగశాల గదుల్లోనే రాత పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

● ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా చాలీచాలని గదుల్లోనే ఏటా పరీక్షలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని కొన్ని ప్రైవేటు కళాశాల విద్యార్థులకు కూడా ఇదే పరీక్షా కేంద్రాన్ని కేటాయిస్తున్నారు. దీంతో ఇరుకు గదుల్లో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. అరకొర సౌకర్యాల నడుమ బుధవారం నుంచి ప్రారంభం కానున్న ప్రయోగ పరీక్షలు ఎలా సాగుతాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఆమదాలవలస, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):

పరీక్షలు సమీపిస్తున్న వేళ.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నెల 5 నుంచి 20వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా చాలా కేంద్రాల్లో మౌలిక వసతులు లేకపోవడం.. విద్యార్థులకు సరిపడా గదులు లేకపోవడంతో ప్రాక్టికల్స్ సక్రమంగా సాగుతాయో? లేదోనన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 71 ప్రైవేటు, 13 మోడల్ కళాశాలలు, ప్లస్ వన్ కళాశాలలు -6, జ్యోతీరావు పూలే -1, ట్రైబుల్ వెల్ఫేర్-1, 25 కేజీబీవీలు, 9 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలు మొత్తంగా 164 ఉన్నాయి. వీటిలో 114 జూనియర్ కళాశాలలను ప్రయోగ పరీక్షలకు అధికారులు గుర్తించారు. ఈ ఏడాది ఫిజిక్స్, కెమిస్ట్రీ 14,923 మంది, జువాలజీ, బోటనీ 4,808మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే ఒకేషనల్‌కు సంబంధించి ప్రథమ సంవత్సరం 1,275 మంది, ద్వితీయ సంవత్సరం 1,085 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. జిల్లాలో కొన్ని ప్రభుత్వ (మిగతా 8వ పేజీలో..)

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురి నామినేషన్

- సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ రెండు సెట్లు దాఖలు



రిటర్నింగ్ అధికారి, విశాఖ కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న, రఘువర్మ

విశాఖపట్నం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ రెండు సెట్లు, మాజీ ఎంఈవో ఎస్.ఆర్.పద్మావతి, సెయింట్ జోసెఫ్ కళాశాల రిటైర్డు ఆచార్యుడు కోసూరు రాధాకృష్ణ ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్‌కు సమర్పించారు. రఘువర్మ వెంట ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఏపీటీఎఫ్ మద్దతుదారులు ఉన్నారు. నామినేషన్‌కు అవసరమైన సాంకేతిక సహకారాన్ని సహాయ రిటర్నింగ్ అధికారి బీహెచ్ భవానీశంకర్, నోడల్ అధికారి దయానిధి, ఇతర సిబ్బంది అందించారు. నామినేషన్‌దాఖలుకు అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే అనుమతించారు. ఈస్ట్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఆదిత్యాయ నమః

- వైభవంగా రథసప్తమి ఉత్సవాలు
- అరసవల్లికి పోటెత్తిన భక్తులు


భాస్కరుని దర్శనానికి బారులు తీరిన భక్తులు



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. ప్రత్యక్ష దైవం.. అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. క్షీరాభిషేకానికి... నిజరూప దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామి వారిని కనులారా తిలకించి ... పులకించారు. సోమవారం రాత్రి నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో... శ్రీకాకుళం నగరంతో పాటు అరసవల్లి వీధులు కిక్కిరిశాయి. మరోవైపు రథసప్తమి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సాగర తీరంలో వేకువజామునే భక్తులు స్నానాలు ఆచరించి... పూజలు చేశారు.

- ఆంధ్రజ్యోతి బృందం


పాయసం సిద్ధం చేస్తూ..


దయచేసి క్యూలో రండి: భక్తునికి దండం పెడుతున్న ఎస్పీ


ఉచిత ప్రసాదం కౌంటర్ వద్ద రద్దీ..




పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తదితరులు


ఆదిత్యుని సన్నిధిలో ఆర్డీవో సాయి ప్రత్యూష తదితరులు


మంగళవారం రాత్రి అరసవల్లి రోడ్డులో భక్తులు


ఆటోల్లో వెళ్తున్న భక్తులు


మొక్కలతో ఓంకారం


అలసిసొలసి...పోలీసులు ఇలా..


ఆలయం ఎదుట క్యూలో...


స్వామి దర్శనానికి దివ్యాంగులు


సంతబొమ్మాళి: భావనపాడు సముద్ర తీరంలో..


ఇచ్ఛాపురం: బెల్లుపడ కొండపై సూర్యభగవానుడికి పూజలు చేస్తున్న మహిళలు


టెక్కలి: క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు


ప్రసాదం పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సేవకులు


సరుబుజ్జిలి: పురుషోత్తపురంలో..


నరసన్నపేట: సూర్యనారాయణ స్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


కవిటి: సముద్ర తీరంలో పూజలు చేస్తున్న మహిళలు..


సోంపేట: బారువ సాగర సంగమ ప్రదేశంలో...


వజ్రపుకొత్తూరు: నువ్వలరేవు తీరంలో స్నానాలు చేస్తున్న భక్తులు

పాతపట్నం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

నరసన్నపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): మాకివలస గ్రామంలోని పాతపట్నం అమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా నాలుగు రోజులుగా వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం కలశ యాత్ర, ప్రత్యేక పూజలు చేశారు. అసిరితల్లి, పాతపట్నం అమ్మతల్లికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ముర్రాటలు చెల్లించారు. ఈ ఏడాది వేసవి తాపం నుంచి ప్రజలను కాపాడాలని వేడుకున్నారు. మే నెలలో గ్రామదేవత ఉత్సవాలను నిర్వహణకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కలశ యాత్రలో పాల్గొన్న భక్తులు

కళింగపట్నం మెరైన్ స్టేషన్‌లో డీఐజీ

శ్రీకాకుళం క్రైం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కళింగపట్నం మెరైన్ పోలీసు స్టేషన్‌ను మంగళవారం విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా తీర ప్రాంత భద్రతపై ఆయన ఆరా తీశారు. ముందస్తు సమాచార సేకరణకు తీసుకుంటున్న జాగ్రత్తలపై సీఐ అప్పలనాయుడును అడిగి వివరాలు తెలుసుకున్నారు.



స్టేషన్‌ను సందర్శించిన డీఐజీ గోపీనాథ్‌జెట్టి

భాస్కరాయ నమః

(ఐదో పేజీ తరువాయి)

ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నిశాఖల అధికారుల సమన్వయంతో వేడుకలు విజయవంతంగా సాగాయి. ఈ వేడుకలకు ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. సుమారు లక్ష మంది భక్తులు స్వామిని దర్శించుకున్నట్టు అధికారులు అంచనా వేశారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ.. స్వామి దర్శనం సజావుగా సాగేలా అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్, ఎస్పీ నిరంతరం ఆలయ ఆవరణలో పరిస్థితులను పర్యవేక్షించారు. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్‌జెట్టి ఉచిత క్యూలైన్లు, క్షీరాభిషేకం లైన్ల ఏర్పాట్లను పరిశీలించారు. నగరంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగ కుండా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

● **మొరాయించిన కంప్యూటర్..**

క్షీరాభిషేకం సేవలో దర్శనానికి సోమవారం రాత్రి 11గంటల నుంచే పెద్ద ఎత్తున భక్తులు క్యూలో ఉన్నారు. అక్కడ టిక్కెట్ల జారీ కేంద్రం వద్ద కంప్యూటర్ మొరాయించడంతో ఇబ్బందులు పడ్డారు. కమాండ్ కంట్రోల్‌రూమ్ నుంచి గమనించిన ఎస్పీ వెంటనే ఆదేశాలు జారీ చేయడంతో డీఎస్పీ వివేకానంద వచ్చి మరో టిక్కెట్ల జారీ కేంద్రానికి తరలించడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, రోగులకు రెడ్‌క్రాస్ బృందం సహాయంతో ఆలయ అనివెట్టి మండపం గుండా ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు. వేడుకలు విజయవంతం కావడంతో అటు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు భక్తుల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

ఎంఎస్‌పల్లి విద్యార్థులకు అభినందన



కంచిలి: విద్యార్థులకు అభినందిస్తున్న ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

కంచిలి, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్‌పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ మంగళవారం అభినందించారు. బెంగళూరులో నిర్వహించిన హాక్‌టుది ఫ్యూచర్ కార్యక్రమంలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు అశోక్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ తెలిపారు.

ఎడ్యుకేషనల్ టెస్టులో విద్యార్థి ప్రతిభ

కవిటి, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యాలపేట ఉన్నత పాఠశాల విద్యార్థి జల్లు అభిజిత్ ఎడ్యుకేషనల్ మెరిట్ టెస్టులో ప్రతిభ చూపాడు. ఈమేరకు జిల్లాస్థాయిలో మొదటిర్యాంకు సాధించాడని ఎంఈవో ధనుంజయమజ్జి తెలిపారు. జాతీయస్థాయిలో ఆన్‌లైన్‌లోపదోతరగతి విభాగంలో నిర్వహించిన మెరిట్ టెస్టులో గుర్తింపు లభించడంతో మంగళవారం పాఠశాలలో అభిజిత్‌ను అభినందించారు.

●కంచిలి, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కత్తివరం గ్రామానికి చెందిన గీత చరిష్మా శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమేరకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి: ఎంపీడీవో

కంచిలి, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి) 4: పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివాలని ఎంపీడీవో వి.తిరుమలరావు సూచించారు. మంగళవారం మండలంలోని జాడుపూడిలోని కేజీబీవీ పాఠశాలను ఎంఈవో-2 చిట్టిబాబుతో కలిసి తనిఖీచేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంటలు, తరగతి గదులు, టాయిలెట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీవో జి.ధనుంజయ, ప్రిన్సిపాల్ రజనీకుమారి పాల్గొన్నారు.

శ్రీహరిపురంలో కొండచిలువ

ఆమదాలవలస, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని శ్రీహరిపురం వద్ద సోమవారం రాత్రి భారీ కొండచిలువ హల్‌చల్ చేసింది. అలికాం-బత్తిలి ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా పెద్దశబ్దాలు చేస్తూ కొంతసేపు తిష్టవేసింది. దీంతో రహదారిపై రాకపోకలుసాగించే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. కొంతమంది యువకులు కర్రలతో వంశధార కుడి ప్రధాన కాలువలోకి పంపించడంతో యథావిధిగా రాకపోకలు సాగాయి.

పాల సేకరణ కేంద్రం ప్రారంభం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):ఈదుపురంలో నిర్మించిన విశాఖ డెయిరీ పాలసేకరణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు.కార్యక్రమంలో విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ ప్రసాద్‌పాడి, నర్తుప్రేమ్‌కుమార్, నర్తుభానోజీరావు, ఎస్.మామయ్య, జి.యర్రయ్య, నూకయ్య, డి.ఢిల్లీరావు, ఉమాపతి పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి కల్యాణానికి పందిరిరాట

గార ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి):శాలిహుండాంలోని శ్వేతగిరిపై ఈనెల 12న నిర్వహించనున్న వేణుగోపాల స్వామి కల్యాణమహోత్సవానికి సంబంధించి మంగళవారం పందిరిరాట వేశారు.ఏటా ఇక్కడ జరిగే ఉత్సవంలో భాగంగా రథసప్తమి నాడు పందిరి రాట వేసి ఉత్సవాన్ని ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుగ్గు మధురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనరసింహదేవి దంపతులు పూజలు నిర్వహించారు.

కమ్మసిగడాంలో మహాలక్ష్మి అమ్మవారికి..



రణస్థలం: మహాలక్ష్మి అమ్మవారి పెళ్లిరాట వేస్తున్న దృశ్యం

రణస్థలం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కమ్మసిగడాం మహాలక్ష్మి అమ్మవారి జాతర ఈనెల ఏడో తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఈ మేరకు మంగళవారం పెళ్లిరాటను ఆలయ ప్రాంగణంలో వేశారు. జాతరకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెండు లక్షలకు పైబడి భక్తులు వస్తారని కమిటీ సభ్యులు అంచన వేస్తున్నారు. కార్యక్రమంలో బంటుపల్లి సర్పంచ్ నడుకుదిటి రజిని ఎన్ఈఆర్ పాల్గొన్నారు.

తోటపాలెంలో గ్రామదేవత ఉత్సవాలకు ఏర్పాట్లు

ఎచ్చెర్ల, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): తోటపాలెంలో గ్రామదేవత ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈమేరకు మంగళవారం గ్రామపెద్దలు సమావేశం నిర్వహించారు. ఈనెల 19న పండగ సన్నాహాల్లో భాగంగా సనప వేయనున్నారు. మార్చి11న అనుపోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు గూరు జగపతిబాబు, మాజీ సర్పంచ్‌లు కళ్లేపల్లి తిరుపతిరావు, కడుపు శేఖర్ పాల్గొన్నారు.

జగన్నాథునికి వెండి వస్తువుల బహూకరణ

కవిటి, ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): కవిటి బెహరావీధిలోని జగన్నాథాలయానికి శివచింతామణి పాన్‌షాప్స్ వర్తకసంఘం ఆధ్వర్యంలో వెండి హస్తాలను మంగళవారం బహూకరించారు. వీటి విలువ రూ.లక్ష 30వేలు వరకు ఉంటుదని వర్తక సంఘం ప్రతినిధులు తెలిపారు.

నందగిరిపేటలో రైతులతో సదస్సు

ఆమదాలవలస, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘంలోని ఆరో వార్డు పరిధిలోని నందగిరిపేటలో రైతులతో సదస్సును ఉత్తమ రైతు తమ్మినేని సత్యం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగాల్లో రైతులు ఏయే పంట వేస్తే అధిక దిగుబడి సాధించవచ్చో రైతులకు అవగాహన కల్పించారు.విత్తనాలకు సంబంధించిన వివరాలను వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలోపేడాడ నరసింగరావు, సనపలరాజు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో మొహియుద్దీన్ జయంతి

ఆమదాలవలస, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖలో సంస్కరణలన్నీ పోస్టుల రద్దు చుట్టూ తిరుగుతున్నాయని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, కార్మిక నాయకుడు మొహియుద్దీన్ జయంతి నిర్వహించారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, బి.రమేష్, బి.శ్రీనివాసరావు, జి.నరేష్, ఎస్. శ్రీనివాసరావు, బి.మన్మథరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రథసప్తమి వేడుకలు విజయవంతం

● కేంద్రపౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకల్లో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని కేంద్రపౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. సమష్టి కృషితో రథసప్తమి వేడుకలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి ఆంధ్రజ్యోతితో ఆయన ఫోన్‌లో మాట్లాడారు.గతం కంటే ఏర్పాట్లు అత్యద్భుతంగా ఉన్నాయని ప్రజలే చెబుతున్నారని పేర్కొన్నారు.రూ. 200 తగ్గించి రూ. 1800తో హెలీ టూరిజం తీసుకువచ్చామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్న అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను కూడా నెల రోజుల ముందు నుంచి ఏర్పాట్లను పరిశీలించానని తెలిపారు.వచ్చే ఏడాది మరింత ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.



ఆలయం ప్రాంగణంలో టీడీపీ నాయకులతో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



దర్శనానికి వచ్చిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, వెంకన్న చౌదరి



దర్శనం అనంతరం బయటకు వస్తున్న నరసన్నపేట, పాతపట్నం, ఆమదాలవలస ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు, కూన రవికుమార్



ఆలయం ప్రాంగణంలో దర్శనం అనంతరం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



అరసవల్లిలో అన్నప్రసాద వితరణలో భక్తులకు వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి



ఆదిత్యుని దర్శనానికి వస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్



ఆదిత్యున్ని సన్నిధిలో విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు

అరసవల్లికి ఆధ్యాత్మిక శోభ

● అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు ● పోటెత్తిన భక్తులు

అరసవల్లి/క్రైమ్/గుజరాతీపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అరసవల్లిలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి ప్రారంభమైన దర్శనాలు మంగళవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. రాష్ట్రంలోని నలుమూలల నుంచి భక్తులు పోటెత్తారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా దర్శించుకు నేలా అధికారులు ఏర్పాట్లుచేశారు. గతానికి భిన్నంగా సామాన్య భక్తులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఒడిశా, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో నగరం కిటకిటలాడింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆటోలు, వ్యాన్లలో భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మిల్లు జంక్షన్ వరకు ఉచితంగా ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేశారు. సుమారు లక్ష మంది భక్తులు అరసవల్లి క్షేత్రానికి తరలివచ్చారని అధికారుల అంచనావేశారు.

సొమ్మసిల్లిన భక్తులు

ఆదిత్యుని దర్శించుకునేందుకు భక్తులు గంటల తరబడి వేచిఉండడంతో కొంతమంది క్యూలైన్లలోనే సొమ్మసిల్లిపోయారు. 20 మంది భక్తులు కరజాడ నుంచి నడుచుకుంటూ సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు కీర్తనలను ఆలపిస్తూ మంగళవారం ఉదయం అరసవల్లి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకునే క్రమంలో రమా అనే మహిళ అనివేటి మండపంలో ఉన్న క్యూలైన్లలో సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెను అధికారులు వైద్యశిబిరం వద్దకు తరలించి ప్రథమచికిత్స అందజేశారు. మరికొందరు ఎండకు సొమ్మసిల్లి పడిపోయారు. వారికి కూడా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో వైద్య సేవలందించారు.

క్యూలైన్ పాటించండి

ఆలయ సింహద్వారం వద్ద టిక్కెట్లు, పాసులు లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలైన్లలోకి చొరబడేందుకు ప్రయత్నించారు.పోలీసులు వారిని నిలువరించి, క్యూలైన్ల గుండా స్వామివారి దర్శనానికి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఆ సమయంలో ఎస్పీ భక్తులకు నమస్కరించి దయచేసి క్యూలైన్లను పాటించి, సజావుగా స్వామి దర్శనం చేసుకోవాలని కోరారు.

భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు

రథసప్తమి వేడుకల్లో స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు నిమగ్నమయ్యాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి టీ, బిస్కెట్లు, వాటర్‌బాటిళ్లు భక్తులకు ప్రతినిధులు అందజేశారు. మిల్లు జంక్షన్ నుంచి అరసవల్లి తోట వరకు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్, లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, ఆర్‌కే స్పోర్ట్స్, సౌత్‌ఇండియా షాపింగ్ మాల్, శ్రీధర్మశాస్త్ర తదితర స్వచ్ఛంద సంస్థలు భోజనాలు, ప్రసాదాలు అందించే ఏర్పాట్లుచేశాయి.

దర్శించుకున్న ప్రముఖులు

స్వామివారిని కేంద్రపౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు,శ్రీకాకుళం, ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం, పాతపట్నం, పలాస, ఎచ్చెర్ల ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవింద రావు,గౌతు శిరీష, నడుకుదిటి ఈశ్వరరావు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, నర్తు రామారావు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ప్రధాన న్యాయాధికారి జునైద్ అహ్మద్ మౌలానా, విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామప్రసాద్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ జోన్-1 ఆర్‌జేడీ వి.మణిరాం, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు కృష్ణ భాస్కర్, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఇతర జిల్లా అధికారులు, ప్రముఖ గాయని మంగ్లీ తదితరులు దర్శించుకున్నారు.

చంద్రబాబుకు రుణపడి ఉంటాం: శంకర్

రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఆయనకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. మూడు రోజుల రథసప్తమి వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించామని చెప్పారు. జిల్లా చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రథసప్తమి వేడుకలు నిలిచిపోతాయని చెప్పారు.జిల్లా సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామీణ క్రీడలు, శోభాయాత్ర, హెలీటూరిజం,లేజర్‌షో ప్రజలను ఆకట్టుకున్నాయని చెప్పారు.

ఆకాంక్షలు ప్రతిబింబించేలా: శిరీష

రథసప్తమిని కన్నుల పండుగగా నిర్వహించడం ఆనందంగా ఉందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించేలా పరిపాలన జరుగుతోందనడానికి ఈ వేడుకల నిర్వహణే ఒక ఉదాహరణ అని చెప్పారు.

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాం: కలెక్టర్



కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులకు ఆదిత్యుని చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

మూడు రోజుల రథసప్తమి వేడుకలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అధికారులతో పూర్తి సమన్వయం, ప్రజల సహాయ సహకారాలతో కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించామని చెప్పారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు.

పటిష్ట బందోబస్తు : ఎస్పీ

అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా, భక్తులకు అసౌకర్యం కలుగకుండా 2300 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు.సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా స్వామి వారిని ప్రశాంతంగా దర్శించుకున్నారని చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ, అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

యంత్రాంగానికి అచ్చెన్నాయుడు అభినందనలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రథసప్తమి వేడుకల్లో భాగంగా అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి వారి సందర్శనకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం చేసిన కృషి వ్యవసాయశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందించారు. ఈమేరకు విజయవాడ నుంచి జిల్లా అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని రథసప్తమి వేడుకలు నభూతో నభవిష్యత్తు అన్న రీతిలో నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బంది కలగకుండా సజావుగా ఉత్సవాలు నిర్వ హించారని పేర్కొన్నారు. మూడురోజుల పాటు నిర్వహించివేడుకల కోసం నెల రోజులపాటు శ్రమించిన అధికార యం త్రాంగాన్ని మంత్రి అభినందించారు

బ్యూటీ థెరపిస్ట్ ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్ కోర్సులో శిక్షణ

గుజరాతీపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, బొల్లినేని మెడ్‌స్కిల్స్ సంయుక్తంగా బ్యూటీథెరపిస్ట్ ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సులు విశాఖపట్నంలోని ఆర్టీసీకాంపెక్స్‌లోని రెండో అంతస్తులో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఐటీఐ, డిప్లమో, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుంచి 28 సంవత్సరాల విద్యార్థులు అర్హులని తెలిపారు.మూడు నెలలు అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణతో పాటు భోజనవసతి, యూనిఫారాలు, బుక్స్ ఏసీ క్యాంపస్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలను కల్పిస్తామని తెలిపారు. వివరాల కోసం శ్రీకాకుళంలోని రాగోలులోగల జెమ్స్ ఆసుపత్రిలోగల 76809 45357, 91219 99654 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

200 మందికి వైద్య పరీక్షలు

గుజరాతీపేట, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి):అరసవల్లి తోట సమీపంలో రథసప్తమి పురస్కరించుకుని లైన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యుడు, సన్‌రైజ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ నిర్వహణలో సన్‌రైజ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అనంతరం వచ్చిన భక్తులకు పులిహోరా, వాటర్ ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా సేవలు నిర్వహించడం ప్రతిఏటా ఆనవాయితీగా మారిందన్నారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్‌పర్సన్ బాడాన దేవ భూషణరావు, ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, కార్యదర్శి డాక్టర్ పైడి సుందూర, ట్రెజరల్ భారతి లైన్స్ శాశ్వత సభ్యులు రామ్‌గోపాల్, బ్లడ్‌బ్యాంకు మేనేజర్ సునీల్, శిల్లా శివమణి, గుత్తి చిన్నారావు, కామేష్ పాల్గొన్నారు.



పులిహోర ప్రసాదం పంపిణీచేస్తున్న డాక్టర్ సురేష్

యురేకా సైన్స్ ఎక్స్‌ను విజయవంతం చేయండి

ఆమదాలవలస, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): యురేకా సైన్స్ ఎక్స్‌ను విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షుడు బొడ్డేపల్లి జనార్దన రావు కోరారు.మంగళవారం పట్టణంలోని లక్ష్మీనగర్‌వీధిలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశంలోనిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ ఆన్‌లైన్ వీడియో కాంటెస్ట్‌ను సైన్స్ అండ్ టెక్నాలజీ పర్యావరణం, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలపై 8, 9, 10 తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం జేవీవీ నాయకుడు బొడ్డేపల్లి మోహన్‌రావు, పాఠశాల హెచ్‌ఎం బొడ్డేపల్లి రామకృష్ణ, పీఆర్‌టీయూ మండల నాయకులు గోపి, విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో సైన్స్ ఎక్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సూర్యఘర్‌పై అవగాహన కల్పించుకోవాలి: ఏపీఎం

కంచిలి, ఫిబ్రవరి4 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ యోజన పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించుకొని ప్రతి ఇంటిపై సౌర శక్తిపలకలు బ్యాంకు రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవాలని ఏపీఎం ఎస్.ప్రసాద్ కోరారు. మంగళవారం మండలంలోని పురుషోత్తపురంలో నిర్వహించిన గ్రామసంఘ సమావేశంలో మాట్లాడుతూ సభ్యులు పొదుపు, సభ్యత్వం, జెండర్ పొదుపులు చెల్లించాలన్నారు. గ్రామ సంఘాల సమావేశాలకు లీడర్లు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సీసీలు ధనలక్ష్మి, రత్నం సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాద్

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా వినాయకం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి) : జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కె.వినాయకం నియమితులయ్యారు. ఈమేరకు సోషల్ వెల్ఫేర్(ఎస్‌సీపీ) డిపార్ట్‌మెంట్ ప్రభుత్వ కార్యదర్శి ఎంఎం నాయక్ మంగళవారం ఉత్తర్వులను జారీచేశారు. వినాయకం డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. డిప్యుటేషన్‌పై ఇక్కడ కొనసాగనున్నారు.

మార్చి 7న జాతీయ టెక్నో మేనేజ్‌మెంట్ ఫెస్ట్

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో మార్చి ఏడో తేదీన జాతీయ టెక్నో మేనేజ్ మెంట్ ఫెస్ట్ (టెక్నీవర్స్ 2కె25) నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇందుకు సంబంధించి పోస్టర్‌ను క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ టెక్నీవర్స్‌లో గౌహతి, తిరుపతి, హైదరాబాద్, మద్రాస్,జోద్‌పూర్,భువనేశ్వర్ ఐఐటీలనుంచి, ఇస్రో, ఎన్ఐటీ నాగపూర్ ప్రొఫెసర్లు లెక్చర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెన్సార్స్, హైడ్రాలజీ, మెకానికల్ బిహేవియర్ ఆఫ్ హైటెంపరేచర్, అల్లాయ్స్, వీఎల్ఎస్ఐ పవర్, ఎలక్ట్రానిక్స్ తదితర అంశాలపై ఉపన్యాసాలు ఇస్తారు. టెక్నీవర్స్‌కు కన్వీనర్‌గా స్టూడెంట్ వెల్ఫేర్‌డీన్ గేదెల రవి, కోకన్వీనర్‌గా సివిల్ హెచ్‌వోడీ సీహెచ్ తేజ కిరణ్ వ్యవహరిస్తారు. కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ సీహెచ్ వాసు, అకౌంట్స్ ఆఫీసర్ కె.మోహనరావు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

మృత్యుంజయుడు

- సముద్ర స్నానాలకు వెళ్లి అలల గోతిలో చిక్కుకున్న యువకుడు
- కాపాడిన స్థానికులు



స్థానికుల సాయంతో ఒడ్డుకు చేరిన సోమరెడ్డి మణి

వజ్రపుకొత్తూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రథసప్తమి పుణ్య స్నానాలకు వెళ్లి అలలో చిక్కుకున్న యువకుడిని స్థానికులు కాపడడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. అక్కుపల్లి శివసాగర్ బీచ్‌కు మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన సోమరెడ్డి మణి సముద్రంలో స్నానానికి దిగాడు. సముద్రం ప్రశాంతంగా ఉండడంతో లోపలకు వెళ్లి స్నానం చేద్దామని ప్రయత్నించాడు. అయితే అలలు, వాటి వల్ల ఏర్పడిన గోతుల్లో చిక్కుకు పోయాడు. ఈత రాకపోవడంతో సాయం కోసం కేకలు వేశాడు. దీనిని గమనించిన తీరంలో ఉన్న శ్రీరామ సేవా సంఘం యువకులు, మత్స్యకారులు వెంటనే సముద్రంలోకి దూకి ఆ యువకుడిని ఒడ్డుకు చేర్చారు. సపర్యలు చేసి 108 వాహనంలో పలాస ప్రభుత్వాసుపత్రికి తర లించారు. ఆ సమయంలో మత్స్యకారులు లేకుంటే యువకుడి పరిస్థితి మరోలా ఉండేదని సముద్ర స్నానాలకు వచ్చిన భక్తులు అంటున్నారు.

పొగాకు ఉత్పత్తుల వినియోగమే క్యాన్సర్‌కు కారణం



అవగాహన కలిగిస్తున్న డా.దాసుపురం శివ

పాతపట్నం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తులను వినియోగించడమే క్యాన్సర్‌కు కారణమని గంగువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి దాసుపురం శివ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహారపు అలవాట్లు జీవనశైలిలో వస్తున్న మార్పులతో క్యాన్సర్ ప్రబలుతోందన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడి లేని జీవనంతో ఈ వ్యాధి సోకకుండా ఉండవచ్చన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తించగలిగితే నివారణ సాధ్యమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.వైకుంఠరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి చక్రతీర్థ స్నానం



వీరబ్రహ్మేంద్ర స్వామి ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్థులు

జలుమూరు, (సారవకోట) ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కిన్నెరవాడ గ్రామంలో వెలసిన వీరబ్రహ్మేంద్రస్వామి చక్రతీర్థ స్నానాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆఖరిరోజు మంగళవారం స్వామికి అర్చకుడు సిద్ధయ్యస్వామి నేతృత్వంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో వేంచేపు చేసి భక్తుల కోలాహలం మధ్య గ్రామోత్సవం నిర్వహించి వంశధార కాలువకి తీసుకువెళ్లి చక్రతీర్థ స్నానాలు చేయించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో అక్ష ప్రతిభ



అక్షకు సిల్వర్ మెడల్‌ను అందిస్తున్న నిర్వాహకులు

టెక్కలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకామ్ మొదటి సంవత్సరం విద్యార్థి పడాల అక్ష రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో ప్రతిభ కనబరిచింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వారకు కాకినాడలో జరిగిన పోటీల్లో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. ఈ మేరకు విద్యార్థినిని ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్, లూక్‌పాల్, అధ్యాపకులు కోటేశ్వరరావు, సత్యనారాయణ, హేమరాజు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వంట గది పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి



భోజనం వడ్డింపును పరిశీలిస్తున్న ఎంఈవో-2 భూలక్ష్మి

జలుమూరు (సారవకోట), ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని ఎంఈవో-2 భూలక్ష్మి సూచించారు. అలుదు ప్రాథమిక పాఠశాలలో వంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భోజనాలైన తరువాత ప్రతిరోజు వంట పాత్రలు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రతతోనే పిల్లలకు ఆరోగ్యం వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం పిల్లలకు శుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ప్రతి రోజు వంటల ప్రక్రియను ఉపాధ్యాయులు పరిశీలించాలని సూచించారు.

రైతులకు తిప్పలు

- బ్యాంకు గ్యారెంటీ లేక అవస్థలు
- ఇంకా కొనుగోలు కాక కల్లాల్లోనే ధాన్యం

పలాసరూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం శ్రమించి పండించిన పంట సకాలంలో అమ్మకం కాకపోవడంతో రైతన్న అనేక ఇబ్బందులకు గురవుతున్నాడు. మండలంలో డిసెంబరు లో పడిన వర్షాలకు కొంతమేర నష్టం వాటిల్లితే మిగిలిన పంట కొనుగోలుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ధాన్యం మిల్లులకు తీసుకువెళ్లేందుకు బ్యాంకు గ్యారెంటీలు లేకపోవడంతో ఇంకా కల్లాల్లోనే ధాన్యం బస్తాలు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతో అదనంగా కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ముందుకు రావడం లేదు. దీంతో దళారులు తాము అడిగిన ధరకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కొందరు మిల్లర్లు కూడా రంగు మారిందని పేర్కొంటూ తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తుండగా కనీసం మదుపులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 80 కేజీలకు బదులు అదనంగా మరో రెండు కేజీల చొప్పున మిల్లర్లు తీసుకుంటున్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తామే అదనపు వ్యయం చేయాల్సి వస్తోందని, ఈ భారం కూడా తమపై పడడంతో నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు.



పొలాల్లోనే ఉన్న ధాన్యం బస్తాలు

ఇప్పటి వరకు 10,212 టన్నుల కొనుగోలు

మండలంలో 22వేల 281 టన్నుల పంట సాగు కాగా అందులో ప్రభుత్వం మిల్లర్ల ద్వారా 80 శాతం మేర సుమారు 17,981 టన్నులు కొనుగోలు చేయాల్సి ఉంది. ఇప్పటికి సుమారుగా 10,212 టన్నులు కొనుగోలు చేసింది. ఇంకా నూర్పిడి కానివి, మినుము, పెసర వంటి అపరాల అనంతరం కొనుగోలు చేయాల్సినవి ఎక్కువగానే ఉంది. ఇంకా మండలంలో 5,848 టన్నుల మేర లక్ష్యం మిల్లులు ప్రభుత్వం తరఫున కొనుగోలు చేయాల్సి ఉంది. మరో పది రోజు, పదిహేను రోజుల్లో ఆ లక్ష్యం నెరవేరే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఈ విషయమై తహసీల్దార్ ఎస్.కల్యాణ చక్రవర్తిని 'ఆంధ్ర జ్యోతి' వివరణ కోరగా మిల్లర్లు రంగుమారిన ధాన్యంపై తగ్గించడం వంటి చేస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



హరిపురం: వాసుదేవాలయంలో స్వామి దర్శనానికి క్యూలైన్‌లో ఉన్న భక్తులు

హరిపురం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): మందస, పిడిమందస, పొత్తంగి బొట్టేశ్వర, వైద్యనాథ, పొత్తేశ్వర, వాసుదేవ ఆలయాల్లో రథసప్తమిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఏటా మాఘమాస శుద్ధ సప్తమి నాడు సూర్య జయంతి సందర్భంగా పవిత్రస్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. రట్టి, లక్ష్మీపురం, గెడ్డూరు తీర ప్రాంతాలల్లో భక్తులు సముద్ర స్నానాలు ఆచరించి సూర్యనమస్కారాలు చేశారు. వాసుదేవుని ఆల యంలో వేదపండితులు కూర్మాచార్యులు, సత్యానంద పాడి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీముఖలింగేశ్వరాలయంలో..

జలుమూరు, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రథసప్తమి పర్వదినం సందర్భంగా సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగేశ్వరాలయంలోని సూర్యభగవానునికి మంగళ వారం అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు సూర్యభగవానుని దర్శించుకున్నారు. ● బొడ్డపాడు సత్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఆలయ 61వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ ఉత్సవాలు ఈనెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



సూర్యభగవానునికి పూజలు చేస్తున్న అర్చకులు



జలుమూరు: రావిపాడు పాఠశాలలో సూర్యనమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

సూర్య నమస్కారాలతో ఆరోగ్యం

జలుమూరు/నందిగాం, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) సూర్య నమస్కారాలతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని హెచ్‌ఎంలు సూర్య నారాయణ, కె.గున్నయ్య అన్నారు. రథసప్తమి పర్వ దినం సందర్భంగా మంగళవారం రావిపాడు, పెద్ద తామరాపల్లి పాఠశాలల్లో విద్యార్థులతో సూర్య నమ స్కారాలు వేయించారు. వాటి ప్రాధాన్యతను వివరిం చారు. ప్రతీరోజు క్రమం తప్పకుండా సూర్యనమస్కారాలు చేయడం వల్ల పలు ఉపయోగాలు కలు గుతాయన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నందిగాం: పెద్దతామరాపల్లి పాఠశాలలో సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కోనేరును అభివృద్ధి చేయరూ..



బంటుకొత్తూరులో కోనేరు దుస్థితి

పలాసరూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బంటుకొత్తూరు ఆలయానికి ఎదురుగా ఉన్న కోనేరు దారుణంగా ఉంది. పిచ్చి మొక్కలు, గుర్ర పుడెక్కతో పాటు సిల్ట్ పేరుకుపోయి అవస రాలకు ఉపయోగపడడం లేదు. దీంతో ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువునుంచి దుర్గంధం వెద జల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు ఆనుకొని అమ్మవారి ఆలయం ఉండడంతో భక్తులు స్నానాలు చేసేందుకు అవకాశం ఉన్నప్పటికీ పిచ్చి మొక్కలతో మెట్లు కూడా కనిపించకపోవడం, దుర్గంధం వస్తుండడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులోని చెత్తా చెదా రాలను తొలగించి నీటిని పరిశుభ్రం చేయాలని, సాయం సమయాల్లో ఆహ్లాదం పొందేలా చెరువును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రీన్ స్కూల్ పురస్కారానికి ఎంపిక



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న శ్రీనివాసరావు

పలాసరూరల్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణతర్లా జడ్పీ హైస్కూల్ సెంటర్ ఫర్ సైన్స్ ఎన్విరాన్‌మెంట్(సీఎస్ఇ) నిర్వహించిన గ్రీన్ స్కూల్స్ ప్రోగ్రాం పురస్కారానికి ఎంపికైంది. జాతీయ హరితక్లబ్ (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన పర్యావరణ హిత కార్యక్రమాలకు గాను ఈ ఎంపిక జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలో స్టెయిన్ ఆడిటోరియంలో ఇండియా హెబిటేట్ సెంటర్‌లో జరిగిన కార్నివాల్ అవార్డు ప్రదానోత్సవంలో సీఎస్ఈ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ నుంచి ఎన్‌జీసీ క్లస్టర్ కోఆర్డినేటర్, సైన్స్ ఉపాధ్యాయుడు కొయ్యల శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును డీఈవో తిరుమల చైతన్య, హెచ్‌ఎం ఎస్‌వీ.రమణారావు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.బాలశంకరం, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

కార్మిక చట్టాలు రద్దు చేయడం తగదు

టెక్కలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని సీపీఎం నాయకుడు నంబూరు షణ్ముఖ రావు అన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో పారి శ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, వృత్తి భద్రత, ఆరోగ్యం తదితర కోడ్‌లను ఆమోదించిందని గుర్తుచేశారు. అయితే బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ కార్మికులకు మొండిచేయి చూపారన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర విధానాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్ర మంలో బగాది వాసు, అప్పన్న, గిరిబాబు, భాస్కర్, మల్లేసు తది తరులు పాల్గొన్నారు.

చీకటి దందా!

(ఐదో పేజీ తరువాయి)

అధికారులకు దొరక్కుండా విశాఖ, ఒడిశాకు ఇసుకను తరలిస్తున్నారు. పగలు ఈ రీచ్‌ల వద్ద వాహనాలు ఏవీ కనబడవు. కానీ, రాత్రి 9.30 గంటల నుంచి వేకువజామున 3 వరకు ఇసుక తవ్వకాలు చేపట్టి.. లోడింగ్ చేసి రవాణా చేస్తున్నారు. ఒడిశా సరిహద్దులో కొన్నిచోట్ల రాత్రివేళ ఇసుక డంపింగ్ చేసి.. ఉదయం వేళ నచ్చినచోటుకు తరలిస్తున్నారు. ఇక్కడ ఇసుక ఉచితం కాగా.. ఒడిశాలో ట్రాక్టర్ లోడు రూ.8 వేలకు విక్రయిస్తున్నారు. ట్రాక్టర్ యజమానులకు లోడుకు రూ.2వేలు చొప్పున ఇచ్చి.. సరిహద్దు దాటించేలా ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ ఇసుక దందా వెనుక బలమైన రాజకీయ నేతలు ఉండడంతో అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ పాలనలో అక్రమాలు చేసినవారు.. ఇప్పుడు అధికార పార్టీలో కొంతమంది నేతలతో కుమ్మక్కై ఇసుక దందా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా అధికారులు స్పందించి ఇసుకాసురుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

కానరాని నిబంధనలు

నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపూట టన్నుల కొద్దీ ఇసుకను 15 అడుగుల మేర లోతుగా తవ్వి.. లారీలు, ట్రాక్టర్లలో లోడింగ్ చేసి సరిహద్దులు దాటించేస్తున్నారు. నివగాం ఇసుక రీచ్‌కు సంబంధించి లారీలను నివగాం, మాతల, వసప, మదనాపురం రహదారి వద్ద పగలు ఉంచుతున్నారు. ఆకుల తంపర రీచ్‌కు సంబంధించిన లారీలను కలిగాం, గూనభద్ర, సోమరాజపురం, ఆకులతంపరలతో పాటు హిరమండలం మండలం గులుమూరు వద్ద పదుల సంఖ్యలో నిలిపేస్తున్నారు. రాత్రిపూట ఈ లారీలను రీచ్‌ల వద్దకు తీసుకెళ్లి ఇసుక లోడింగ్ చేసి.. అక్రమ రవాణా చేస్తున్నారు. ఈ తవ్వకాల కారణంగా నివగాం-మాతల వంతెనకు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఒడిశాలో జంగలపాడు గేటు వద్ద డంపింగ్ చేసిన ఇసుక

సరిహద్దుల్లో నిఘా

ఒడిశాకు ఇసుక తరలించకుండా ఒడిశా-ఆంధ్రా సరిహద్దులో నిఘా ఉంచాం. ఇప్పటికే పోలీసులకు సూచనలు చేశాం. ఒడిశాకు ఇసుక తరలించే వాహనాలను పట్టుకుని అపరాధ రుసుం వసూలు చేస్తున్నాం.

బి.పాపారావు, తహసీల్దార్, మెళియాపుట్టి

కఠిన చర్యలు తప్పవు

నదీ గర్భంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. నిబంధనలు అతిక్రమించి.. అక్రమ తవ్వకాలు, రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

రవిచంద్ర, తహసీల్దార్, కొత్తూరు


ఇట్లయితే పరీక్షలెలా?

(ఐదో పేజీ తరువాయి)

జూనియర్ కళాశాలలో వసతి సమస్య ఎక్కువగా ఉంది. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అనుకూలంగా ఫర్నీచర్ కూడా లేదు. మరికొన్ని కళాశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇంకొన్నిచోట్ల ప్రయోగాలకు అవసరమైన పరికరాలు, రసాయనాలు లేవు. అలాగే కొన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ జువాలజీ, బోటనీ, కెమిస్ట్రీ గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులు ఉన్నారు. కాగా.. ఆర్ఫ్ రెగ్యులర్ అధ్యాపకుల చేతిలో ప్రయోగశాలల తాళాలు ఉండడంతో వాటి తలుపులు తెరిచే అవకాశాలు కూడా లేకపోతున్నాయి. కొన్ని కళాశాలల్లో అసలు ప్రయోగాలే నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆ ప్రభావం ఫలితాలపై పడుతోందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రయోగశాలల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధిత ప్రిన్సిపాల్ ఏడాది మొదటిలోనే ప్రతిపాదన ఇస్తే కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకొనే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

- గతంలో జంబ్లింగ్ విధానం, ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణతో పరిస్థితుల్లో కాస్త మార్పులు కనిపించినా, గత వైసీపీ ప్రభుత్వం దీనిని మార్చడంతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది.
- ప్రైవేటు కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రయోగాలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. పరీక్షలకు కొద్దిరోజులు ముందుగా ఇప్పటివరకు పరిచయమే లేని ప్రయోగాలను చూపి మమ అనిపించేస్తున్నాయి. ప్రైవేటు కళాశాలలో అసలు ప్రయోగాలు అంటే తెలియని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల వల్ల కొంతమంది తెలివైన విద్యార్థులకు నష్టం జరుగు తోందని పలువురు తల్లిదండ్రులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రయోగ పరీక్షలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పరిశీలిస్తాం



జిల్లావ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో ప్రయోగశాలను పరిశీలిస్తాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ప్రయోగ, ప్రధాన పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నాం.

- ప్రగడ దుర్గారావు, ఆర్ఐవో

న్యూస్ బాక్స్

పోలీస్ డాగ్‌తో విస్తృత తనిఖీ



దుకాణంలో తనిఖీ చేస్తున్న పోలీస్ డాగ్

కోటబొమ్మాళి ఫిబ్రవరి4(ఆంధ్రజ్యోతి): కోటబొమ్మాళిలోని పలు దుకాణాలలో పోలీస్ డాగ్ సాయంతో మంగళవారం తనిఖీలు చేపట్టారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిలను నిరోధించే క్రమంలో ఈ తనిఖీలను చేపట్టినట్లు స్టేషన్ రైటర్ విశ్వేశ్వరరావు తెలిపారు. గంజాయి మాదక ద్రవ్యాల విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పారా లీగల్ వలంటీర్ల నియామకానికి దరఖాస్తులు

నరసన్నపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): పారా లీగల్ వలంటీర్ల నియమాకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జూనియర్ సివిల్ న్యాయాధికారి చందక హరిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, సేవా దృక్పథం కలిగిన వారు పదోతరగతి ఆపై చదివిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పోలాకి, నరసన్నపేట మండలాల్లో నివసిసూ ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, ధ్రువీకరణ పత్రాలతో స్థానిక సివిల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

12న మహా కుంభమేళాకు ఆర్టీసీ సర్వీసు

నరసన్నపేట, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయోగరాజ్‌లో నిర్వహిస్తున్న మహా కుంభమేళాకు ఈనెల 12న టెక్కలి, పలాస డిపోల నుంచి సూపర్ లగ్జరీ బస్సు వేస్తున్నట్లు టెక్కలి డిపో అసిస్టెంట్ మేనేజర్ బీఎస్ఎన్ మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌ను సందర్శించి వివిధ సర్వీసుల రాకపోకలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు రోజుల పాటు ఏడు పుణ్యక్షేత్రాల దర్శనం ఉంటుందన్నారు. ప్రయోగరాజ్, కాశీ, బుద్ధ గయ, గయ, పూరి, కోణార్క్, భువనేశ్వర్‌లలో క్షేత్రాలు చూపించడం జరుగుతుందన్నారు. ఏడు రోజుల పాటు యాత్రికులకు అల్పాహారం, భోజనం, రాను పోను చార్జీలతో కలిపి రూ.9,500లు చార్జీ వసూలు చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు పూర్తి వివరాలకు 73829 23311, 73829 24758 నెంబర్లలో, లేకుంటే ఆయా డిపోల మేనేజర్లను సంప్రదించాలని సూచించారు.

కంటి శస్త్రచికిత్సలకు 30 మంది ఎంపిక

పోలాకి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): పోలాకి పీహెచ్‌సీలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 60 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వారిని విశాఖ తరలించనున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనాథ్, శంకర్‌ఫౌండేషన్ ప్రతినిధి కార్తీక్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పరిశీలన

నందిగాం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): నందిగాం గణేష్ కాలనీలో ఇళ్ల స్థలాల పట్టాల పరిశీలన మంగళవారం చేపట్టారు. పట్టాల పంపిణీలో అక్రమాలు జరిగాయని తహసీల్దార్ పెద్దింటి సోమేశ్వ రరావుకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆదేశాలతో 12 మంది రెవెన్యూ సిబ్బంది కాలనీలో ఇళ్లకు వెళ్లి సదరు ఇళ్ల స్థలాల పట్టాలను పరిశీలించారు.

లోకేశ్‌ను కలిసిన కలమట

కొత్తూరు, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను ఉండవల్లిలోని ఆయన స్వగృహంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలు, ప్రజల్లో వస్తున్న స్పందనను ఆయనకు వివరించారు. నియోజకవర్గంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.

మెలకువలతోనే దిగుబడి

నందిగాం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రబీలో సాగుచేస్తున్న వేరుశనగలో మెలకువలు పాటిస్తే దిగుబడి సాధించ వచ్చని వ్యవసాయాధికారి పి.శ్రీకాంత్‌వర్మ అన్నారు. మంగళవారం హరిదాసుపురం, సవర రామకృష్ణాపురంలలో 'పొలంపిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యకర జీవనం

పాతపట్నం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యకర జీవనం సిద్ధిస్తుందని శివరామదీక్షితుల వారి అచల గురుపీఠం పీఠాధిపతి నిర్గుణానంద జేగురుపాటి నాగభూషణ స్వామి అన్నారు. స్థానిక ఇందిరమ్మ ఆదర్శనగర్ కాలనీలో పరమానంద సొన్నాయిల పాపారావు ఆధ్వ ర్యంలో మంగళవారం ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. సవిరి రాజ స్వామి అచలానంద కెల్ల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.